## మట్టి గణపతులను ప్రతిష్ఠించాలి



కలెక్టరేట్‌లో మట్టి గణపతి విగ్రహాల పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ గౌతమ్

మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 4: వినాయక చవితి ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని కాపాడాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ సూచించారు. కలెక్టరేట్‌లో పర్యావరణంపై అవగాహన కల్పించేందుకు బుధవారం మట్టి గణేశ్ విగ్రహాలపై అవగాహన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు రాజేందర్, లింగయ్య పాల్గొన్నారు.

## ఎయిర్ ఫోర్స్ అధికారులు సహకరించాలి



తుర్కపల్లిలోని వరదముంపు ప్రాంతాల సమస్యలు పరిష్కరించడానికి ఎయిర్‌ఫోర్స్ అధికారులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

మల్కాజిగిరి, సెప్టెంబర్ 4: ప్రజలను వరదముంపు నుంచి రక్షించడానికి ఎయిర్‌ఫోర్స్ అధికారులు సహకరించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. బుధవారం మచ్చబొల్లారం డివిజన్ తుర్కపల్లిలోని వరదముంపు ప్రాంతాల సమస్యలు పరిష్కరించడానికి ఎయిర్‌ఫోర్స్ అధికారులలో ఎమ్మెల్యే చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ హకీంపేట ఎయిర్‌ఫోర్స్ ఎగువ ప్రాంతాల నుంచి వరదనీరు దిగువ ప్రాంతాలైన మడికట్ల బస్తీ, శ్రీదామ్ ఎన్‌క్లేవ్ కాలనీలను ముంచెత్తడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మూసి ఉన్న ఎయిర్ ఫోర్స్ 8వ నంబర్ గేటు తెరిపించి ఎయిర్ ఫోర్స్ ఆఫీసర్స్ సుమంత్, రమేష్‌లతో చర్చించి సర్కిల్ ఇంజినీరింగ్ అధికారులు సమన్వయంతో చర్చించి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ శ్రీకాంతీ, డీఈ ప్రశాంతి, ఏఈ రవళి, అనిల్‌కిశోర, మేకల రాముయాదవ్, రమేష్, మల్లేష్‌గౌడ్, శోభన్‌బాబు, శరణ్‌గిరి, జావేద్, సందీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ అవుట్‌లెట్ సమస్య పరిష్కరిస్తా



కాప్రా డివిజన్ కృపావిల్లాస్ కాలనీలో పర్యటించిన సందర్భంగా స్థానికులతో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా, సెప్టెంబర్ 4: కాప్రాడివిజన్ కృపావిల్లాస్ కాలనీ డ్రైనేజీ అవుట్‌లెట్ సమస్యను తప్పకుండా పరిష్కరిస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం కాప్రా డివిజన్ పరిధిలోని కృపావిల్లాస్ కాలనీలో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో కలియతిరుగుతూ స్థానికులను సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాలనీవాసులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సంబంధిత అధికారులతో మాట్లాడి డ్రైనేజీ అవుట్‌లెట్ సమస్య పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జలమండలి డీజీఎం సతీష్, మేనేజర్ రోహిత్, బీఆర్ఎస్ నాయకులు, కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కుంగిన వంతెనకు వెంటనే మరమ్మతులు చేయాలి



కుంగిన వంతెనను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, అధికారులు

మేడ్చల్, సెప్టెంబరు 4: కుంగిన మేడ్చల్ పట్టణంలోని పెద్ద చెరువు వంతెనను జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి బుధవారం పరిశీలించారు. వంతెన కుంగిన పరిస్థితిపై అధికారులతో చర్చించారు. వెంటనే మరమ్మతుకు చర్యలు తీసుకోవాలని నీటి పారుదల శాఖ అధికారులకు సూచించారు. ఆయన వెంట కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి, మున్సిపాలిటీ కమిషనర్ నాగిరెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ వెంకట్ రెడ్డి, నీటిపాదరుల శాఖ అధికారులు ఉన్నారు.

## అయోధ్యనగర్ బస్తీ దవాఖాన తనిఖీ



అయోధ్యనగర్ బస్తీ దవాఖానను సందర్శించి రికార్డులను పరిశీలిస్తున్న సీఎంఓహెచ్ డాక్టర్ పద్మజాప్రసాద్

కాప్రా, సెప్టెంబర్ 4: ఏఎస్‌రావునగర్ డివిజన్ అయోధ్యనగర్ బస్తీ దవాఖానను జీహెచ్‌ఎంసీ సీఎంఓహెచ్ (సిటీ మెడికల్ అండ్ హెల్త్ అధికారిణి )డాక్టర్ పద్మజప్రసాద్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డెంగీ, వైరల్ జ్వరాలకు సంబంధించి నమోదవుతున్న కేసులు, వాక్సినేషన్, న్యూబార్న్ బేబీల వివరాలపై బస్తీ దవాఖాన వైద్యురాలు డా.విజయరాణిని అడిగి తెలుసుకున్నారు. పలు రికార్డులను తనిఖీ చేశారు. డెంగీకి సంబంధించి నమోదైన ఓ కేసు వివరాలను వైద్యురాలు తెలియజేయగా, వారి నివాసానికి వెళ్లి అక్కడ మొక్కల కుండీల్లో ఉన్న నీటిని పరిశీలించారు. నివాస ప్రాంతాల్లో నీటి నిల్వలు ఉండరాదని అవగాహన కలిగించారు. అనంతరం కాప్రా చెరువును సందర్శించారు. గణేశ్ నిమజ్జనాలను దృష్టిలో ఉంచుకొని చెరువు ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు పారిశుధ్య చర్యలు చేపట్టడంతో పాటు దోమల నిర్మూలన చర్యలు చేపట్టాలని శానిటేషన్, ఎంటమాలజీ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ సీఈ రాంబాబు, కాప్రా సర్కిల్ డీఈఈ (ఎస్‌డబ్ల్యుఎం) లావణ్య, ఏఎంఓహెచ్, శానిటేషన్, ఎంటమాలజీ సిబ్బంది పాల్గొన్నారు.

## స్పాట్ అడ్మిషన్లను సద్వినియోగం చేసుకోవాలి

శామీర్‌పేట, సెప్టెంబర్ 4 : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల జగద్గిరిగుట్ట(శామీర్‌పేట)లో స్పాట్ అడ్మిషన్లను విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇష్రత్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కళాశాల డిగ్రీ మొదటి సంవత్సరానికి గాను స్పాట్ అడ్మిషన్స్‌ను ఈనెల 6న నిర్వహించనున్నట్లు తెలిపారు. బీఎస్సీ(ఎంపీసీ), బీఎస్సీ(ఎంఎస్సీ), బీఎస్సీ(బీజెడ్‌సీ), బీఎస్సీ (ఎంజెడ్‌సీ), బీకామ్ కంప్యూటర్స్, బీకామ్ బిజినెల్ అనాటిక్స్, బీఎస్సీ టేడా సైన్స్‌లకు స్పాట్ అడ్మిషన్లే తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇంటర్ పూర్తి చేసిన అర్హులైన విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అర్హులైన ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి



శామీర్‌పేటలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్

కీసర, సెప్టెంబర్ 4: అర్హులదరికీ కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం కింద ఆర్థిక సాయం అందిస్తున్నామని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్‌అన్నారు.కీసర మండల పరిషత్ కార్యాలయం వద్ద బుధవారం 40 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి,షాదీముబారక్ పథకం కింద ఒక్కొక్కరికి రూ. 1.16లక్షల రూపాయల చొప్పున చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఉన్నప్పుడే నిరుపేదలందరికీ కేసీఆర్ మేనమామలా నిరుపేదల ఆడబిడ్డ పెళ్లి ఖర్చులకు గాను కల్యాణలక్ష్మి, షాదీముబారక్ కింద ఆర్థిక సాయం చేశామనారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజలంతా చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు మళ్లీ కేసీఆర్ ప్రభుత్వాన్నే గుర్తు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ వెంకటేశ్, మాజీ సర్పంచ్‌లు మాధురి వెంకటేశ్, మహేందర్‌రెడ్డి, ధర్మేందర్, పెంటయ్య, నాయకులు వెంకట్‌రెడ్డి, తిరుమలరెడ్డి, వెంకటేశ్ ముదిరాజ్, సుధాకర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

శామీర్‌పేట:ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. శామీర్‌పేట ఎంపీడీవో సమావేశమందిరంలోకల్యాణలక్ష్మి,షాదీముబారక్‌చెక్కులను శామీర్‌పేటమండలం, తూంకుంట మున్సిపాలిటీకి చెందిన 186మంది లబ్ధిదారులకు బుధవారం చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తూంకుంట మున్సిపాలిటీ చైర్మన్ రాజేశ్వర్‌రావు, వైస్ చైర్మన్ వాణీవీరారెడ్డి, కౌన్సిలర్లు రాజ్‌కుమార్‌యాదవ్, సురేశ్, సొసైటీ చైర్మన్ మధుకర్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఐలయ్యయాదవ్, డైరెక్టర్లు, డిప్యూటీ తహసీల్దార్ సంయుక్త, ఆర్‌ఐలు రాఘవ, కవిత, మాజీ ఎంపీపీలు ఎల్లూభాయిబాబు, చంద్రశేఖర్‌యాదవ్, జడ్పీటీసీ అనితలాలయ్య, మాజీ జిల్లా కో ఆప్షన్ సభ్యుడు జహీరుద్దిన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, నోముల శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్‌మండల అధ్యక్షుడు వైఎస్ గౌడ్, నర్సింలు యాదవ్, జైపాల్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, బీజేపీ అధ్యక్షుడు యాదగిరి, శ్రీనివాస్, రాజిరెడ్డి, అశోక్, వెంకట్‌రెడ్డి, చాంద్‌పాషా, పాల్గొన్నారు.

## ట్రాన్సిట్ స్టేషన్ వద్ద చెత్తను వెంటనే తరలించాలి



కాప్రా సర్కిల్‌లో పర్యటిస్తూ పారిశుధ్య సిబ్బందికి సూచనలు ఇస్తున్న జీహెచ్‌ఎంసీ అడిషనల్ కమిషనర్ రఘుప్రసాద్

కాప్రా, సెప్టెంబర్ 4: స్వచ్ఛ ఆటోల ద్వారా మల్లాపూర్, సాకేత్‌లలోని తాత్కాలిక ట్రాన్సిట్ స్టేషన్‌లకు చేరిన చెత్తను వెంటనే ఇతర భారీ వాహనాల్లో తరలించే ప్రక్రియను వేగవంతం చేయాలని తద్వారా ఆయా పాయింట్ల వద్ద చెత్త పేరుకుపోకుండా చూడాలని జీహెచ్‌ఎంసీ అడిషనల్ కమిషనర్ (శానిటేషన్) రఘుప్రసాద్ సూచించారు. బుధవారం కాప్రా సర్కిల్‌లో ఆయన మల్లాపూర్ ట్రాన్స్‌ఫర్ పాయింట్, ఈసీఐఎల్, చర్లపల్లి ప్రాంతాల్లో పర్యటించారు. మల్లాపూర్ చెత్త ట్రాన్సిట్ పాయింట్‌ను పరిశీలించిన ఆయన అక్కడినుంచి చెత్తను వెంటవెంటనే తరలించకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. చెత్తను వేగంగా తరలించేందుకు మరిన్ని వాహనాలను సమకూర్చుకోవాలని రాంకీ సంస్థ ఉద్యోగులకు సూచించారు. అనంతరం ఈసీఐఎల్ వద్ద తొలగించిన జీవీపీ (గార్బేజీ వల్నరేబుల్ పాయింట్)ను చూసి అక్కడి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం చర్లపల్లిలోని వెంకట్‌రెడ్డినగర్ వద్ద వృక్షం కూలిన ప్రాంతాన్ని సందర్శించి, కూలిన చెట్టును, కొమ్మలను వెంటనే తరలించాలని హార్టికల్చర్ సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా అడిషనల్ కమిషనర్ మాట్లాడుతూ కాలనీలను పరిశుభ్రంగా ఉంచేందుకు శానిటేషన్ విభాగం కాలనీ సంఘాలతో సమన్వయంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ డీసీ జగన్, శానిటేషన్ డిప్యూటీఈఈలావణ్య,సిబ్బందిపాల్గొన్నారు.

## పథకాలు ప్రజలకు చేరేలా మీడియా ప్రముఖ పాత్ర పోషించాలి



మాట్లాడుతున్న ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్న ఎమ్మెల్యే, అధికారులు

మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 4: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా మీడియా ప్రతినిధులు ప్రముఖ పాత్ర పోషించాలని ఎంపీ ఈటల రాజేందర్ సూచించారు.కలెక్టరేట్‌లో బుధవారం పత్రికా సమాచార కార్యాలయం ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఏర్పాటు చేసిన వార్తలాప్ వర్క్‌షాప్‌కు ఎంపీ ఈటల ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన సమగ్ర సమాచారం మీడియా ద్వారా ప్రజలకు చేరవేయడంలో పత్రికా సమాచార కార్యాలయం(పీఐబీ) ప్రముఖ పాత్ర పోషిస్తోందని అన్నారు.పత్రికా సమాచార కార్యాలయం ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా పని చేస్తుందని అన్నారు. కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ జర్నలిస్టులు నైతిక విలువలు పాటిస్తూ, కచ్చితమైన వార్తలను సేకరించి ప్రజలకు మరిన్ని మంచి వార్తలు అందేలా చూడాలని, మనం వార్తలు రాసే ముందు నిర్ధారణ చేసుకోవడం ముఖ్యమని అన్నారు. ఈ డిజిటల్ యుగంలో మారుతున్నకాలానికి అనుగుణంగా మనల్ని మనం నవీకరించుకుంటూ వార్తలను అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అదనపు డైరెక్టర్ జనరల్ శృతిపాటిల్, రచనా జర్నలిజం కాలేజీ ప్రిన్సిపాల్ ఉమామహేశ్వర రావు, ఎమ్మెల్యేలు చామకూర మల్లారెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, మర్రి రాజేశేఖర్‌రెడ్డి, మాధవరం కృష్ణారావు వివేకానంద, అధికారులు సతేంద్రగుప్తా, మానస్ కృష్ణకాంత్, గాయత్రి, శివ చరణ్ రెడ్డి, డీపీఆర్‌ఓ అధికారులు, జిల్లాలోని జర్నలిస్టులు,పాల్గొన్నారు.


## మురుగునీటి కష్టాలు..నాలాను తలపిస్తున్న రోడ్డు



రవీంద్రనగర్‌లో రోడ్డుపై పారుతున్న మురుగునీరు

ఉప్పల్, సెప్టెంబర్ 4 : ఉప్పల్ సర్కిల్ హబ్సిగూడ డివిజన్ రవీంద్రనగర్ సెయింట్‌జోసెఫ్ స్కూల్ రోడ్డులో మురుగునీరు పొంగిపొర్లుతుంది. నాలాలో ప్రవహించినట్లుగా మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తుంది. రోడ్డు కనిపించకుండా మురుగు ప్రవహిస్తుండటంతో పాఠశాలలకు వెళ్లే విద్యార్థులతో పాటు కార్యాలయాలకు, ఇతర పనుల కోసం వెళ్లే కాలనీవాసులు నానా అవస్థలు పడ్డారు. మురుగు పేరుకుపోయి, దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. వ్యాధులు వ్యాపించే అవకాశాలు ఉండటంతో స్థానిక కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చర్యలు చేపట్టాల్సిన అధికారులు అటువైపుగా రాకపోవడం గమనార్హం.

## సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి



ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి కలెక్టర్‌కు వినతి పత్రం ఇస్తున్న కార్పొరేటర్ జె. ప్రభుదాస్

మల్లాపూర్, సెప్టెంబర్ 4: మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ ఓల్డ్ మీర్‌పేట్, కైలాసగిరిలో ఉన్న కమ్యూనిటీ హాళ్లకు సంబంధించిన స్థలాన్ని కాపాడాలంటూ బుధవారం మేడ్చల్ కలెక్టర్‌కు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి కార్పొరేటర్ జె. ప్రభుదాస్‌వినతి పత్రం ఇచ్చారు. ఓల్డ్ మీర్‌పేట్‌లో కమ్యూనిటీ హాల్ కు సంబంధించిన 450 గజాల స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, అట్టి స్థలానికి ప్రహరీ నిర్మాణానికి జీహెచ్‌ఎంసీ నుంచి నిధులు మంజూరైనందున ప్రహరీ నిర్మాణం చేపట్టాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.కైలాసగిరి బస్తీలోని కమ్యూనిటీ హాల్ స్థలాన్ని ఆక్రమించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని అట్టివారిపై చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో ఈ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 80 లక్షల నిధులు మంజూరు అయ్యాయని, ప్రజలకు అందుబాటులోకి వెంటనే ఇట్టి కమ్యూనిటీ హాల్ నిర్మాణాలు చేపట్టే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## ప్రైవేటు దవాఖానలు చట్టాలకు లోబడి పని చేయాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ రాధికా గుప్తా

మేడ్చల్, సెప్టెంబర్ 4: ప్రైవేటు దవాఖానలు, డయాగ్నస్టిక్ కేంద్రాలు చట్టాలకు లోబడి పనిచేయాలని అడిషనల్ కలెక్టర్ రాధికా గుప్తా సూచించారు. ఘట్‌కేసర్‌లోని నీలిమా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో బుధవారం పీసీపీఎన్‌డీటీ, ఎంటీపీ, క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్, సరోగసీ తదితర చట్టాలు, ఆయుష్మాన్ భారత్, ఇమ్యునైజేషన్ అమలుపై రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు, కీసర డివిజన్ పరిధిలోని ప్రైవేట్ హాస్పిటల్స్, డయాగ్నస్టిక్ సెంటర్ల నిర్వాహకులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రఘునాథ స్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొంత మంది చట్టాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారన్నారు. రోగి హక్కుల పరిరక్షణ, నైతిక వైద్య విధానాలను పాటించాలన్నారు. చట్టాలను అమలు, పర్యవేక్షణపై మార్గదర్శనం చేశారు. ఈ శిక్షణ ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలలో విధానాలను ప్రామానికరించడానికి, సంరక్షణ నాణ్యతలో ఏకరూపతను నిర్ధారించడానికి, ఆడిట్‌లు, తనిఖీలను సమర్థవంతంగా నిర్వహించడానికి సహాయపడుతుందన్నారు.

## వరద నివారణకు చర్యలు తీసుకుంటున్నాం

మల్కాజిగిరి, సెప్టెంబర్ 4: వరద నివారణ చర్యలు తీసుకుంటున్నామని ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్ అన్నారు. బుధవారం బురద చేరిన సఫీల్‌కాలనీ రోడ్డును అధికారులతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ బురదను తొలగించి వ్యాధులు వ్యాపించకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ లౌక్య, ఏఈ శ్రీకాంత్, వాటర్ వర్క్స్ మేనేజర్ నవీన్‌కుమార్, బాబు, కిశోర్, సోమయ్య, సుదర్శన్ పాల్గొన్నారు.



ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ సిఫీల్‌కాలనీ కాలనీ రోడ్డును పరిశీలిస్తున్న కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్

## నేటి నుంచి క్రైస్తవ పుస్తక ప్రదర్శన

మల్కాజిగిరి, సెప్పెంబర్ 4: క్రైస్తవ పుస్తక ప్రదర్శనను లేమెన్స్ ఇవాంజెలికల్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో చెన్నైకు చెందిన బ్యూటిఫుల్ బుక్స్ ద్వారా ఈనెల5నుంచి 9వ తారీకు వరకు మౌలాలి డివిజన్ సాయినాథ్‌పురంలోని ప్రశాంత్ గార్డెన్‌లో ప్రదర్శన ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఉదయం 10నుంచి రాత్రి 9గంటల వరకు ఉంటుంది. వివరాలకు ఫోన్ నంబర్ 9652342037 సంప్రదించాలని కోరారు.

## సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం

పీర్జాదిగూడ, సెప్టంబర్4: సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరమని పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ అమర్‌సింగ్ అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో 26వ డివిజన్ పరిధికి చెందిన వారికి మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం సీఎంఆర్‌ఎఫ్ మంజూరైన పత్రాలను లబ్ధిదారులకు డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్‌గౌడ్, కార్పొరేటర్లతో కలిసి అందజేశారు.

## గుర్రపు డెక్క తొలగింపు చర్యలు



బండచెరువును పరిశీలిస్తున్న కార్పొరేటర్ రాజ్యలక్ష్మి

నేరేడ్‌మెట్, సెప్టెంబర్ 4: వినాయకనగర్ డివిజన్ బండ చెరువులో పేరుకుపోయిన గుర్రపుడెక్కను తొలగింపు పనులను స్థానిక కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి బుధవారం పరిశీలించారు. అనంతరం డివిజన్‌లోని పలు అభివృద్ధి పనులను స్థానికులతో కలిసి పరిశీలించారు. ఈకార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చవితిని ప్రశాంతంగా జరుపుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఉప్పల్ సీఐ ఎలక్షన్‌రెడ్డి.

రామంతాపూర్,సెప్టెంబర్4: గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఉప్పల్ సీఐ ఎలక్షన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం భాగ్యనగర్ ఉత్సవ సమితి రామంతాపూర్ విభాగ్ ఆధ్వర్యంలో ఆర్‌వీశేఖర్ అధ్యక్షతన మండప నిర్వాహకులతో సమావేశ నిర్వహించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి, ఉత్సవ సమితి ఫౌండర్ తిండేరు హనుమంతారావు మాట్లాడుతూ రామంతాపూర్‌లో ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు నిర్వాహకులు సహకరించాలన్నారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్లు చేతన, శ్రీవాణి,ట్రాఫిక్ సీఐ లక్ష్మి మాధవి,ఏఈ సాయికిరణ్,ఉప్పల్ గణేశ్ ఉత్సవ సమితి అసెంబ్లీ కన్వీనర్ రాజు,బీరప్ప,నాగరాజు,వార్లబాల్‌రాజు,సాయికుమార్,కొత్తపల్లి రమేశ్,ప్రవీణ్,రమేశ్,తిండేరు స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

## పోచారం మున్సిపల్ కమిషనర్‌గా వీరారెడ్డి

ఘట్‌కేసర్,సెప్టెంబర్4: పోచారం మున్సిపాలిటీ కమిషనర్‌గా వీరారెడ్డి రేపు పూర్తి స్థాయి బాధ్యతలు చేపట్టనున్నారు. ఇప్పటి వరకు పనిచేసిన కమిషనర్ వేమన రెడ్డి ఉద్యోగ విరమణ చేయగా ఇన్‌చార్జి కమిషనర్‌గా ఎండీ సాబేర్ అలీకి కలెక్టర్ బాధ్యతలు అప్పగించారు.దీంతో ప్రభుత్వం పూర్తి కాలం కమిషనర్‌గా పోచంపల్లి మున్సిపాలిటీలో పనిచేసిన వీరారెడ్డిని పోచా రం కమిషనర్‌గా నియమించింది.

## కీసరగుట్ట ఆదాయం రూ.20.60లక్షలు



హుండీని లెక్కిస్తున్న సిబ్బంది

కీసర, సెప్టెంబర్ 4: కీసరగుట్ట స్వామి వారి ఆదాయం రూ. 20.60లక్షలు వచ్చిందని ఆలయ చైర్మన్ తటాకం నాగలింగం శర్మ, ఆలయ కార్యనిర్వాహణాధికారి కట్టా సుధాకర్‌రెడ్డి తెలిపారు. శ్రావణమాసంతో పాటు అంతకు ముందు మూడు నెలలకు సంబంధించిన హుండీని బుధవారం ఆలయ ప్రాంగణమందిరంలో దేవాదాయ శాఖ రంగారెడ్డి జిల్లా సహాయ కమిషనర్ శేఖర్ పర్యవేక్షణలో లెక్కింపు జరిగింది.

## కార్యకర్తలకు అండగా ఉంటాం

మల్కాజిగిరి, సెప్టెంబర్ 4: బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ అన్నారు. బుధవారం మౌలాలిలో రెండు రోజుల క్రితం మరణించిన మహ్మద్ అఫ్జల్ ఖాదిరి కుటుంబాన్ని ఎంబీసీ మాజీ చైర్మన్ బుధరవారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వంశీముదిరాజ్, రమేష్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మౌలాలిలోని మహ్మద్ అఫ్జల్ ఖాదిరి కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



నాగారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న చైర్మన్ చంద్రారెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్4: విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి సూచించారు. బుధవారం నాగారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని ఆయన పరిశీలించి వారితో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాములు, పీఈటీ పాండురంగం,ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా నాగారం మున్సిపల్ కార్యాలయంలో పారుశుధ్య కార్మికులు, వాటర్ మ్యాన్,ఎలక్ట్రిషన్లకు బుధవారం రైన్ కోట్స్, రేడియం జాకెట్లు, హ్యాండ్ గ్లౌవ్స్‌లను చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డితో మున్సిపల్ కమిషనర్ రాజేందర్ కుమార్ కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు హరిబాబు, శ్రీనివాస్‌గౌడ్, అధికారులు రాంరెడ్డి,ప్రశాంత్,సిబ్బంది ఉన్నారు.

## అలుగు పారుతున్న ఏదులాబాద్ చెరువు



ఘట్‌కేసర్,సెప్టెంబర్4: మూడు రోజులు పాటు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు మండలంలోని ఏదులాబాద్‌లోని లక్ష్మీనారాయణ చెరువు అలుగు పారుతుంది. దీంతో గ్రామస్థులు,రైతులు,మత్స్యకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చెరువు నీరు అలుగు దూకడంతో ఇతర ప్రాంతాల నుంచి వచ్చి చెరువు నీటిని చూసి ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## భారీ వర్షం..ఇండ్లలోకి చేరిన వరద నీరు



జవహర్‌నగర్, సెప్టెంబర్ 4: భారీ వర్షంతో జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని చెన్నాపురం చెరువు పూర్తిగా నిండటంతో సంతోష్‌నగర్, పాపయ్యనగర్ కాలనీలోని ఇండ్లల్లోకి నీరు చేరింది. విషయం తెలుసుకున్న మేయర్ శాంతికోటేష్‌గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్‌యాదవ్, తదితరులు పర్యటించి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

## గ్రామకంఠం భూమిని కబ్జా నుంచి కాపాడండి

కీసర, సెప్టెంబర్ 4: కీసరలోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి ఆలయానికి చెందిన గ్రామకంఠం భూమి కబ్జాకు గురి అవుతుందని, ఆ స్థలాన్ని కాపాడాలని స్థానిక బీజేపీ, బీఆర్ఎస్ నేతలు కలిసి ఎంపీ ఈటల రాజేందర్‌కు బుధవారం వినతిపత్రాన్ని అందించారు. స్పందించిన ఎంపీ వెంటనే ఎంపీ స్థానిక తహసీల్దార్ అశోక్‌కుమార్‌కు ఫోన్ చేసి వెంటనే ఆలయానికి సంబంధించిన భూమిని సర్వే చేయించి గ్రామకంఠం భూమిని ఆలయానికి కేటాయించాలని ఆయనను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు వెంకట్‌రెడ్డి, చంద్రమోహన్ చారీ, ఆంజనేయులు ముదిరాజ్, బీఆర్ఎస్ నేత జూపల్లి అశోక్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.


**IN THE COURT OF THE HONOURABLE ADDITIONAL SENIOR CIVIL JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT AT MALKAJGIRI.**

**O.S.No. 194 OF 2024**

Between:
1. Ranga Mahesh son of late Smt.Ranga Lalitha and Sri Ranga Narsimha Goud, Aged about 55 years, Occupation: Private Employee, R/o H.No. 3-4-13.
2. Ranga Naresh Goud, S/o. R. Narsimha Goud, Aged about 52 Years, Occ: Private employee R/o H.No. 3-4-13.
3. Ranga Paramesh son of R.Narsimha, Aged 50 Years, Occ: Private Employee, R/o H.No.3-14-13K
4. Ranga Umesh son of Ranga Narsimha Aged about 49 Years, Occ: Private Employee R/o H.No. 3-1-131.
5. Ranga Suresh Goud, S/o. Narsimha Goud, Aged about 48 Years, Occ: Private employee r/o H.No. 3-4-13g,

All are Residents of Narsimha Nagar Colony Mallapur, VTC Uppal, PO Nacharam, KV Ranga Reddy Dist. Presently Medchal Malkajgiri Dist TG ...Plaintiffs

And

1. The Tahsildar, Keesara Mandal Office situated at Keesara Medchal Malkajgiri District.
2. All Concerned ...Defendants

To:
All Concerned .. 2nd Defendant

Please take notice that the Plaintiffs above named filed the above suit for Declaration, Declaring the Plaintiffs as legal heirs of the deceased Smt. Ranga Lalitha who expired on 22-01-2024, in respect of her Schedule mentioned Property bearing All that the Plot bearing No.01, admeasuring 940.0 Sq. Yards or 785.84 Sq.Meters, in Survey Nos.381 to 384 & 387, situated at Rampally Village and Gram Panchayat, Mandal, Keesara, Regn.Sub Dist. Shamirpet, Dist. Regd. Dist. Ranga Reddy (Presently under Medchal Malkajigiri Dist), bounded on the North by: Plot No.02; South by: 84' wide road Rampally Nagaram; East by:25' wide Road and West by: Land of J.Pentaiah respectively. The said suit stands posted to 24.09.2024. If any person/s is/are claiming to be the legal heirs of the said deceased Smt. Ranga Lalitha, or, having any objection in granting the said relief, may appear before the said Court on the above said date at 10.30 a.m. either in person or through your Advocate/s at 10.30 a.m. and submit your objections with documentary evidence, failing which, the matter will be heard and decided exparte.

**(BY ORDER OF THE COURT)**

Sd/- A.B.Rameswar Rao, Advocate
First Floor of H.No.12-5-149/15, South Lalaguda, Tarnaka, Secunderabad-500017 TG
Cell Nos.9374581547/9390476970
Counsel for the Plaintiffs

Malkajgiri,
Dated:04-09-2024